



- జిల్లాలో 11,485 ఇళ్ల మంజూరు
- ఇందులో 5046 ఇళ్ల నిర్మాణాలే ప్రారంభం
- 251 ఇళ్లు మాత్రమే బెస్మిట్ స్థాయిలో
- ఇసుక, మొరం లభ్యం కాక.. ఊపందుకోని నిర్మాణాలు
- అందని ఆర్థికసాయం.. పెరిగిన ధరలు
- నిబంధనలు సైతం ఇళ్ల నిర్మాణాలకు అడ్డంకి

# నత్తనడకన ఇందిరమ్మ పనులు!



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అధికారులు

కామారెడ్డి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): నిరాశ్రయులైన దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు పక్కా శాశ్వత గృహాలను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని చేపడుతుంది. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని అందించనుంది. అయితే లబ్ధిదారుల ఎంపికలో ఆలస్యం, వెరిఫికేషన్‌కు సమయం తీసుకోవడం, ప్రోసీడింగ్ జారీలో జాప్యం, ఇసుక,మొరం దొరుకక నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. దీనికి తోడు ఇండ్ల నిర్మాణాల కోసంప్రభుత్వం విధించిన నిబంధనలు నిర్మాణాలకు అడ్డంకిగా మారుతున్నాయి. అదేవిధంగా ఇళ్లు మంజూరైన వాళ్లంతా పేదవారే కావడంతో మొదట ఆర్థిక సాయం అందక నిర్మాణాలు లబ్దిదారులు మొదలుపెట్టడం లేదు. ఇలా పలు కారణాలతో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఉపందుకోవడం లేదు. జిల్లాలో రెండు విడుతల్లో 11వేలకు పైగా ఇళ్లు మంజూరు కాగా, 5046 ఇళ్ల నిర్మాణాలు మాత్రమే ప్రారంభం అయ్యాయి.

### ఇందిరమ్మ ఇళ్లకు 2.45 లక్షల దరఖాస్తులు

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఆ ప్రభుత్వం హాయాంలో విజయవంతంగా అమలుచేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తిరిగి పునరుద్ధరించింది. ఏడాది కిందట ప్రజాపాలన గ్రామసభలలో అర్హులైన వారి నుంచి ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 2,45,541 ఇందిరమ్మ ఇళ్ల కోసమై దరఖాస్తులు వచ్చాయి. కాగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గృహ నిర్మాణశాఖకు ఇందిరమ్మ ఇండ్ల అమలు బాధ్యతను అప్పగించి ఇది వరకే సర్వే చేయించిన విషయం తెలిసిందే. జిల్లాలో నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం మొదటి విడుత కింద మంజూరు చేసింది. ఈ లెక్కన కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్,బాన్సువాడ నియోజకవర్గాలలో మొత్తం 14 వేల వరకు ఇండ్లు వచ్చేఅవకాశం ఉంది. స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు విడుతల వారిగా ప్రభుత్వం మంజూరుచేయనుంది.

### బెస్మిట్ స్థాయిలోనే 251 ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లాలో నత్తనడకన సాగుతున్నాయి. జిల్లాలో ఇప్పటివరకు 11485 ఇండ్లు మంజూరు కాగా ఇందులో 5046 ఇళ్ల నిర్మాణాలే ప్రారంభించారు. అందులోనూ 251 మాత్రమే బెస్మిట్ స్థాయి వరకు చేరుకున్నాయి. ఇండ్లు మంజూరైన మరికొందరు నిర్మాణాలకు ముందుకు రావడం లేదు. లబ్దిదారులకు ఇండ్లు మంజూరయ్యే వరకు ఉన్న ఉత్సాహం ఆ తర్వాత కనిపించడం లేదు. అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఇండ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలని సూచిస్తుండడంతో కొందరు స్పందించి నిర్మాణాలకు ముగ్గు పోస్తున్నారు. కానీ నిర్మాణ పనుల్లో మాత్రం వేగం పుంజుకోవడం లేదు.

### అందని ఆర్థికసాయం.. పెరిగిన ధరలు

ఇందిరమ్మ ఇళ్లు మంజూరై సొంత ఖర్చులతో బెస్మిట్ వరకు పూర్తిచేసిన వారికి ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఆర్థిక సహకారం అందకపోవడంతో వారు అయోమయంలో పడుతున్నారు. ఇప్పటికే చేతిలో ఉన్న సొమ్ము పూర్తిగా ఖర్చుకాగా మార్కెట్‌లో అప్పులు పుట్టని పరిస్థితి ఎదురవుతోంది. అంతేకాకుండా ఇంటి నిర్మాణం 600 చదరపు అడుగుల విస్తీర్ణానికి మించకూడదనే నిబంధనకు తోడు పెరిగిన సిమెంట్, స్టీల్, కూలీల ధరలు కూడా లబ్దిదారుల పాలిట శాపంగా మారుతున్నాయి. ఏప్రిల్ నెలఖరు వరకు సిమెంట్ బస్తా రూ.290 నుంచి రూ.300 వరకు ఉండగా ప్రస్తుతం ఒక్కో బస్తా ధర రూ.30 నుంచి రూ.50 వరకు పెరిగింది. పెరిగిన ధరల భారంగా మారడంతో మెజార్టీ లబ్దిదారులు పిల్లర్ గుంతలు, బెస్మిట్ దశలోనే నిర్మాణాలను నిలిపివేయడం గమనార్హం. ఇదిలా ఉంటే కొంతమంది మధ్యవర్తులు కొత్త ఇండ్లు కట్టుకోవాలని భావించే ఏ రాజకీయపార్టీతో సంబంధం లేని సాధారణ మధ్య తరగతి ప్రజలకు ఇళ్లు మంజూరు చేయిస్తామని ఆశ చూపి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

### నిబంధనలే ఇళ్ల నిర్మాణానికి అడ్డంకి

ఇందిరమ్మ ఇళ్లను 400 స్క్వేర్ ఫీట్‌లోపు నిర్మాణం చేపట్టాలని నిబంధనలు ఉన్నాయి.అయితే కొందరు 400ల ఫీట్ల కంటే ఎక్కువ మార్కింగ్ చేసుకుంటే వారి ఇండ్లు జియో ట్యాగింగ్‌లో రిజక్ట్ అవుతున్నాయి. ఇలా పలు నిబంధనలు ఇండ్ల నిర్మాణానికి అడ్డంకిగా మారిందని క్షేత్రస్థాయిలోని సిబ్బంది చెబుతున్నారు. ఇండ్ల నిర్మాణ సమయంలో బెస్మిట్ వరకే పిల్లర్లు వేయాలని సూచించారు. 9 పిల్లర్లు వేయాలని ఆదేశాలు జారీచేశారు. కొంతమంది లబ్దిదారులు మాత్రం పిల్లర్లను స్లాబ్ వరకు వేస్తుండగా మరికొంతమంది బెస్మిట్ వరకే వేస్తున్నారు. అధికారుల లెక్కలప్రకారం రూ.5లక్షల సాయం మోడల్ ఇండ్లకు ఖర్చు అవుతున్నా స్లాబ్ లెవల్ పెంచడం, సైజ్ పెంచిన ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చుపెట్టాల్సి వస్తోంది. ఒక్కో ఇంటికి అదనంగా రూ.2 నుంచి 3లక్షల వరకు వేచించాల్సి వస్తుందని లబ్ధిదారులు చెబుతున్నారు.



తాడ్వాయిలో మాట్లాడుతున్న పీడీ సురేందర్

## బినామీ పేర్లతో కూలీ డబ్బులు స్వాహా

- ఉపాధిహామీ సామాజిక తనిఖీలో వెల్లడి
- డబ్బులు రికవరీ చేయిస్తాం: పీడీ సురేందర్

తాడ్వాయి,జూన్27 (ఆంధ్రజ్యోతి): బినామీ పేర్లతో ఉపాధిహామీ కూలీ డబ్బులు స్వాహా అయినట్లు సామాజిక తనిఖీలో వెల్లడైంది. తాడ్వాయి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సామాజిక తనిఖీ సమావేశంలో అధికారులు కూలీ డబ్బులు భారీ మొత్తంలో పక్కదారి పట్టినట్లు గుర్తించారు. మండలంలోని ఎర్రపహాడ్, తాడువాయి, సోమారం, దేమికలాన్ గ్రామాల్లో పెద్దమొత్తంలో అక్కడి ఫీల్డ్అసిస్టెంట్లు తమ బంధువులు, స్నేహితుల పేర్లు మస్టర్లలో నమోదుచేసుకుని డబ్బులు స్వాహా చేసినట్లు సామాజిక తనిఖీ బృందం నిర్వాహకులు తేల్చారు. ఉపాధిహామీ అధికారుల నిర్లక్ష్యధోరణి కారణంగానే డబ్బులు పక్కదారి పడుతున్నట్లు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏడాదికి ఒకసారి సామాజిక తనిఖీ నిర్వహించిన తూతూమంత్రంగా సామాజిక తనిఖీ కొనసాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కూలీ డబ్బులు పక్కదారి పట్టినప్పుడు సదరు బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటే డబ్బులు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, ఇలాంటివి పునరావృతం కావని ప్రజలు మండిపడుతున్నారు. సామాజిక తనిఖీలో డబ్బులు స్వాహా అయినట్లు తేలగానే అధికారులు బాధ్యులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ సురేందర్, ఎంపీడీవో సాజిద్ అలీ, ఏపీఓ కృష్ణ గౌడ్,ఎస్ ఆర్పీ సామాజిక తనిఖీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

### సీఎస్‌ను కలిసిన కలెక్టర్



సీఎస్‌ను కలిసిన కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డిటౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావును రాష్ట్రంలోని 2016 బ్యాచ్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందించారు. వారిలో కామారెడ్డి కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఇంతకుముందు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన జితేష్ పటేల్ ఉన్నారు. ఈ సందర్భంగా సాధారణ విషయాలతో పాటు జిల్లాలలో రాష్ట్రప్రభుత్వ అమలుచేస్తున్న ప్రధాన పథకాల అమలు తీరుపై చర్చించారు. మన రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలుపుతున్న రాష్ట్ర ప్రాధాన్యత కార్యక్రమాలను, పథకాలను ప్రజల వద్దకు సమర్థవంతంగా తీసుకెళ్తున్నందుకు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి 2016 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్‌లు అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.



**పాఠశాలకు వెళ్లాలంటే బురదలో నడవాల్సిందేనా?**
- ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ స్కూల్‌కు వెళ్లే దారి బురదమయంగా మారిన వైనం

7

**విదేశీ వస్తువులు వాడొద్దు**
- వాడితే స్వదేశీ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగించినట్టే..
- మాల్స్‌ను బహిష్కరించి గ్రామాల్లోని దుకాణాల్లోనే కొనాలి
- దక్షిణ మధ్య క్షేత్రసంఘటక్ జగదీష్ జీ

7

**టీయూ స్నాతకోత్సవానికి భారీ ఏర్పాట్లు**
- అధికారులతో వీసీ యాదగిరి రావు వరుస సమీక్షలు
- కాన్వకేషన్‌కు హాజరుకానున్న వర్సిటీ చాన్స్‌లర్, గవర్నర్





వివరాలు వెల్లడిస్తున్న దేవరాజ్‌గౌడ్

### ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో.. సిట్ ముందుకు దేవరాజ్‌గౌడ్

కామారెడ్డి టౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో సిట్ అధికారుల ముందు డీసీసీ లీగల్ సెల్ చైర్మన్ దేవరాజ్‌గౌడ్ పాల్గొని ఫోన్‌ట్యాపింగ్ విషయంలో వాంగ్మూళం అందించారు. ఎన్నికల సమయంలో నవంబరు 20 నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు తన ఫోన్ మొత్తం ట్యాపింగ్ చేశారని, మఫ్టిలో పోలీసులను తన కదలికలపై నిఘాపెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ట్యాపింగ్‌లో ఉన్న ప్రతీఒక్కరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దర్యాప్తులో వేగం పెంచాలని అధికారులను కోరినట్లు తెలిపారు. ఆయనవెంట కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, మాజీసర్పంచ్ రామాగౌడ్, నందరమేష్, అంకరాజు,దర్శన్, కిరణ్ ఉన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న దృశ్యం

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

మాచారెడ్డి, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ చందర్‌నాయక్ అన్నారు. మాచారెడ్డి మండలంలోని ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలన్నారు. అనంతరం మండలంలోని మోడల్ ఇంటినిర్మాణాన్ని పరిశీలించారు. పీహెచ్‌సీని తనిఖీ చేసి ఆసుపత్రిలో సౌకర్యాలు, రోగులకు అందిస్తున్న చికిత్సలను తెలుసుకున్నారు. మండలకేంద్రంలోని సమైఖ్యాకార్యాలయంలో విద్యార్థుల యూనిఫాం కుట్టే సెంటర్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంకుడుగుంత, వనమహోత్సవంలో భాగంగా ఫిట్టింగ్ పనులు పరిశీలించారు. ఎస్టీ మినీ గురుకుల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకఅధికారి రమేష్, ఎంపీడీవో గోపి, ఏపీవో సాయిబబాబా, ఏపీఎం శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

## రుణాల రికవరీ సక్రమంగా జరిగేలా చర్యలు

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విజయలక్ష్మీ



ఐకేపీ సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విజయ లక్ష్మీ

నాగిరెడ్డిపేట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా సంఘాల మహిళలు బ్యాంకు లింకేజీ ద్వారా, స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో సక్రమంగా చెల్లించేలా ఐకేపి సీసీలు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విజయ లక్ష్మి ఆదేశించారు. ఆమే శుక్రవారం నాగిరెడ్డిపేట ఐకేపి కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. రుణాల రికవరీలో కొంతవరకు వెనుకబడి ఉండటంతో, రికవరీపై ప్రత్యేకదృష్టి సారించాలని, ఎలాంటి జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకొని వారంలో ప్రగతి సాధించాలన్నారు. మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న కుట్టు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. మండలంలో మహిళా సంఘాల ద్వారా 7కుట్టు కేంద్రాలను నిర్వహిస్తున్నట్టు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందించే రెండు జతల యూనిఫాంలు ఈ కుట్టు కేంద్రాల్లో మహిళలు కుట్టి తయారు (మిగతా 8వ పేజీలో..)

### వసతిగృహాల కోసం స్థలం కేటాయించాలి



ప్రభుత్వవిప్‌కు వినతిపత్రం అందిస్తున్న శ్రీనివాస్

కామారెడ్డి టౌన్, జూన్27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మున్నూరుకాపు బాల బాలికల కోసం కావాల్సిన వసతి గృహాల కోసం స్థలం కేటాయించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. జిల్లాలో అనేక మంది మున్నూరుకాపు విద్యార్థులు ఆయా విద్యాసంస్థల్లో చదువుకుంటున్నారని వారి సౌకర్యార్థం రెండు ఎకరాల స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టేలా కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

## బీటీ రోడ్లకు మోక్షం కలిగేదెన్నడో?

- ఏళ్ల తరబడి ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు
- వర్షాకాలం వచ్చిందంటే నరకమే..
- పట్టించుకోని అధికారులు



గుంతలమయంగా మారిన అమర్లబండ రోడ్డు



బీటలువారిన ధర్మారావుపేట రోడ్డు

సదాశివనగర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): సదాశివనగర్‌లో కొన్నిరోజుల క్రితం వేసిన రోడ్లకు రెన్యూవల్ బీటీ చేయకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు ధర్మారావుపేట నుంచి కన్కల్ వరకు బీటీ రోడ్డు వేసి పదేళ్లు గడుస్తున్నా రెన్యూవల్ కాక అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్లు గుంతలమయంగా మారి కంకర తేలడంతో ద్విచక్ర వాహనదారులు, ఇతర ప్రయాణికులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### తరుచూ ప్రమాదాలు

జాతీయ రహదారి 44 నుంచి ధర్మారావుపేట వరకు వెళ్లే రోడ్డులో కల్వర్టు వద్ద రోడ్డు పొడవునా బీటలు వారి ద్విచక్ర వాహనాల టైర్లు అందులో ఇరుక్కుని తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారి పక్కనే పెద్దగుంత ఏర్పడి చిన్నపాటి వర్షానికే నీరు పూర్తిగా నిండి ఎక్కడ గుంత ఉన్నదో ఎక్కడ బాగున్నదో తెలియక ఎంతోమంది ద్విచక్ర వాహనదారులు పడుతున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఉత్తునూర్ నుంచి యాచారం మీదుగా నిజామాబాద్ వెళ్లాలంటే యాచారం దాటిన తర్వాత రోడ్డును చూసి ప్రయాణికులు జంకుతున్నారు.

### కంకర తేలిన రోడ్డుతో అవస్థలు

కిలోమీటర్ల మేర పెద్దపెద్ద కంకర రాళ్లు తేలి ఎందరో ప్రయాణికులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెన్యూవల్ నిబంధనలు తుంగలో తొక్కుతున్న అధికారులు సహజంగా కొత్త రోడ్లు బీటీ వేస్తే ఐదేళ్ల వరకు కాంట్రాక్టర్ల బాధ్యత వహిస్తూ అగ్రిమెంట్ చేస్తారు. ఐదేళ్లు పూర్తి కాగానే సంబంధిత అధికారులు ఉన్నతాధికారులకు రోడ్ల పరిస్థితులను చూసి అంచనా వేసి నివేదికలను పంపాల్సి ఉంటుంది. గతంలో ఆర్అండ్‌బీ రోడ్లపై గుంతలు ఏర్పడితే ఆ శాఖకు సంబంధించిన గ్యాంగ్‌మెన్స్ రోడ్ల వెంట తిరుగుతూ గుంతలు పడిన వాటిని పూడ్చుకుంటూ ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టేది. ఇప్పుడు అధికారులు గ్రామాల రోడ్ల వెంబడి తిరగడమే పూర్తిగా మరిచిపోవడంతో ఏ రోడ్డు పరిస్థితి ఎలా ఉందో అధికారులకు తెలిసిన దాఖలాలు లేకుండా పోతున్నాయి. పైఅధికారులకు నివేదికలు పంపకపోవడంతో రోడ్లు మరింత శిథిలావస్థకు చేరుతున్నాయి. చిన్నగుంత పడితే అధికారులు పర్యావేక్షించి తగిన చర్యలు తీసుకుంటే రోడ్లు మరింత దీనావస్థకు చేరకుండా (మిగతా 8వ పేజీలో..)



ఏపీ సీఎంకు ఫొటో గ్యాలరీని అందిస్తున్న మాణిక్యరెడ్డి

### ఏపీ సీఎంను కలిసి టీడీపీ సీనియర్ నాయకుడు

కామారెడ్డిటౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని టీడీపీ సీనియర్ నాయకుడు మాణిక్యరెడ్డి మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీడీపీకి పూర్వవైభవంపై చంద్రబాబునాయుడితో చర్చించినట్లు తెలిపారు. పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలకు పదవులు ఇవ్వాలని తెలంగాణలోనూ టీడీపీని బలోపేతం చేస్తామని కోరినట్లు తెలిపారు. ఇప్పటికీ పార్టీకి తెలంగాణలో ఎంతోమంది అభిమానులు ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పలుసందర్భాలలో చేపట్టిన పలు కార్యక్రమాలకు సంబంధించి ఫొటో గ్యాలరీని సీఎం చంద్రబాబుకు మాణిక్యరెడ్డి అందించారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలి

● రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు




జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు

నిజామాబాద్ అర్బన్, ,జూన్27(ఆంధ్రజ్యోతి):విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకువెళ్లాలని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని యువి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఫ్రెషర్స్ డే కార్యక్రమం శుక్రవారం ఆర్మూర్ రోడ్‌లోని లక్ష్మి కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని తల్లిదండ్రులు గురువులకు మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ నుడాచైర్మన్ కేశవేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డాక్టర్ జీవన్ రావు, డాక్టర్ ప్రతిమరాజ్, కళాశాల నిర్వాహకుడు సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

ఆర్మూర్ రూరల్, జూన్27 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం దేగాం గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజచేశారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు లోకముత్యంరెడ్డి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

వర్ని, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కూనీపూర్ గ్రామంలో శుక్రవారం సీసీడీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్‌బ్యాగులను పంపిణీ చేశారు. ఆరోతరగతి నుంచి పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఈ బ్యాగులు, నిత్యవసర సరుకులు అందజేశారు. మాదాల చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఈ బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో సీసీడీ మేనేజర్ ఠాగూర్, వీసీసీ డెలిగేట్ రాజారెడ్డి, భారత్ గ్యాస్ నర్స య్య, గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లచ్చారెడ్డి, గంగారాం, సాయిలు, దేవ య్య, లక్ష్మణ్ ప్రజలు పాల్గొన్నారు.

## అలుగు పారుతున్న బెల్లాల్ చెరువు



అలుగు పారుతున్న దృశ్యం

బోధన్‌రూరల్,జూన్27(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలతో పాటు చెరువులు జలకళను సంతరించుకున్నాయి. బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ చెరువులో నిజాంసాగర్ నీటిని విడుదల చేయడంతో చెరువు నిండి కళకళలాడుతుంది. బెల్లాల్ చెరువు అలుగు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో బెల్లాల్ శివారులోని రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరుణ దేవుడు కరుణించాడని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నీటి ప్రవాహన్ని శుక్రవారం మున్సిపల్ ఏఈ ముక్తార్ మొహినోద్దీన్, వాటర్ ఫిల్టర్ బెడ్ ఇన్‌చార్జి రఫీక్ పరిశీలించారు.

## బోధన్‌లో ఘనంగా బోనాల పండుగ



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): బోధన్‌లో శుక్రవారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం బోనాలను ఊరేగింపుగా నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందని కులసంఘ పెద్దలు తెలిపారు. మహిళలు బోనాలను అమ్మవారికి ఆలయానికి తీసుకెళ్లి బోనాలు సమర్పించి ఓడిబియ్యం నింపి ప్రత్యేకపూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురియాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి ఆలయం, పెద్దమ్మతల్లి, నల్ల పోచమ్మ ఆలయాలకు బోనాలతో వెళ్లారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం కులసంఘ పెద్దలు కోటఅబ్బయ్య, గంగాధర్, నడ్పి లక్ష్మయ్య, సుల్తాన్‌సాయిలు, వెండి లక్ష్మణ్, దాల్‌మల్కా సాయిలు, కుల సంఘ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శివతండా ఉపాధ్యాయుడిని అభినందించిన డీఈవో

నవీపేట,జూన్27(ఆంధ్రజ్యోతి): మండలంలోని శివతండా ప్రభుత్వ ప్రాథమిక ఉపాధ్యాయుడు శివకుమార్‌ను అభినందిస్తూ శుక్రవారం డీఈవో అశోక్ సన్మానించారు. దక్షిణ భారత ప్రాంతీయ ఆంగ్ల శిక్షణ సంస్థ బెంగళూరులో జరిగిన 30రోజుల శిక్షణను శివకుమార్ పూర్తి చేశాడు. ఐదు రాష్ట్రాల నుంచి 170 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందగా ఇందులో 10మంది మాత్రమే ఏ ప్లస్ గ్రేడ్ సాధించగా ఇందులో శివకుమార్ ఉన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషన్, అశోక్, నవీన్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడు శివకుమార్‌ను సన్మానిస్తున్న డీఈవో అశోక్

# ఏకో టూరిజంతో స్థానికులకు ఉపాధి

● ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



టూరిజం ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

డొంకేశ్వర్ , జూన్27 (ఆంధ్రజ్యోతి): చిన్నయానం ఎస్సారెస్పీ బ్యాక్‌వాటర్ ప్రాంతంలో టూరిజం ఏర్పాటుతో పర్యాటకుల తాకిడి పెరిగి స్థానికులకు ఉపాధి లభిస్తుందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డొంకేశ్వర్ మండలంలోని చిన్నయానం ఎస్సారెస్పీ బ్యాక్‌వాటర్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఈకో టూరిజం ప్రాంతాన్ని పరిశీలించారు. బ్యాక్‌వాటర్‌నుంచి తేలిన ప్రాంతాన్ని తిరుగుతూ పక్షులు, జింకలను చూశారు. టూరిజం ద్వారా స్థానికంగా ఉపాధి లభించడంతో గల్ఫ్‌కు వెళ్లే వారి సంఖ్య తగ్గిపోతుందన్నారు. లక్నవరం రామప్పా ప్రాంతాల మాదిరిగా చిన్న యానం బ్యాక్‌వాటర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, సాయిరెడ్డి, సంజీవ్, మారంపల్లి గంగాధర్, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

# అమిత్ షా బహిరంగ సభను విజయవంతం చేయాలి

●పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటపాటి

ఆర్మూర్‌రూరల్, జూన్27 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పట్టణంలోని పాలి టెక్నిక్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించనున్నా అమిత్‌షా బహిరంగా సభను విజయవంతం చేయాలని పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్య క్షుడు కోటపాటి నర్సింహానాయుడు, బీజేపీ కిసా న్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి కోరారు. శుక్రవారం ఆర్మూర్‌లోని రైతుసేవా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పసుపు రైతుల సం ఘం ఆధ్వర్యంలో గత 20 ఏళ్లుగా ఉద్యమించి ఎంపీ ధర్మపురి అర్వింద్ కృషితో కేంద్రప్ర భుత్వాన్ని ఒప్పించి సాధించుకున్న పసుపుబోర్డు కళ నెరవేరిన వేళ నిజామా బాద్ కేంద్రంగా కార్యాలయాన్ని ప్రారం భించ డానికి వస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమి త్‌షా బహిరంగ సభను విజయవంతం చేయా లని వారు కోరా రు. ఈ



సమావేశంలో మాట్లాడుతున్న కోటపాటి

సందర్భంగా పసుపు రైతుల సమ్మేళ నాన్ని ఘనంగా నిర్వహిం చుకో వాలని ఆర్మూర్ సబ్‌డివిజన్‌లోని వివిధ గ్రామాలలో పసుపు పండించే రైతులందరు పాల్గొనాలని నాయకులు కోరారు.

**అమిత్ షా సభను విజయవంతం చేయాలి**

**ఎడపల్లి :** ఈ నెల 29న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే అమి త్‌షా సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి పసుపు రైతులు ఎదురుచూస్తున్న పసుపు బోర్డు ను ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదేనన్నారు. అమిత్‌షా సభ వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ నాయకులు కూరెళ్ళ శ్రీధర్, మల్లెపూల శ్రీనివాస్, పార్టీ మండల అధ్య క్షులు కోలా ఇంద్రకరణ్, నాయకులు అరుణ్, ప్రదీప్, సాయి, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఎమర్జెన్సీ పేరిట ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్



జైలుశిక్ష అనుభవించిన వారిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి



మాట్లాడుతున్న బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు

● ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్ రూరల్, జూన్27 (ఆంధ్రజ్యోతి): ఎమర్జెన్సీ 1975 సంవత్సరంలో ప్రజాస్వామ్యాన్ని అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఖూనీ చేసిందని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం అంకాపూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో జైలు శిక్ష అనుభవించిన నియోజకవర్గానికి చెందిన పుప్పాలరాజేందర్, పొల్కం రవినాథ్, సిలివేరి శ్రీధర్, భూసాని గోవర్ధన్‌లను ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సన్మానించారు. ఆనాటి సంఘటనను అడిగి తెలుసుకున్నారు. 1975 జూన్ 25వ తేదీన ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నాయకులను జైలులో పెట్టించిన ఘనత ఘనత ఇందిరా గాంధీకే దక్కిందన్నారు. ప్రజాస్వా మ్యాన్ని అపహస్యం చేసిన ఆనాటి రోజులను చీకటి రోజులుగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అభివర్ణించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లోక భూపతిరెడ్డి, పెద్దోల్ల గంగారెడ్డి, కలిగోట గంగాధర్, పొల్కం వేణు పాల్గొన్నారు.

**నవీపేట :** మండల కేంద్రంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా బీజేవైఎం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పిల్లిశ్రీకాంత్ మాట్లాడుతూ 1977 సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని అన్నారు. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి, ప్రశ్నించే గొంతుకలను అణచివేసి నిర్బంధంగా జైలులో వేశారని ఆయన పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విధించిన జూన్ 25న దేశంలో చీకటి రోజు అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గణేష్, నాగభూషణ్, రాము, గోపాల్, రాజు, వినయ్, కిరణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## 'స్వచ్ఛమైన కల్లు అందించేందుకు కృషి చేయాలి'



మాట్లాడుతున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి

కోటగిరి,జూన్27(ఆంధ్రజ్యోతి): ప్రజలకు స్వచ్ఛమైన కల్లు అందించేందుకు గీత కార్మికులు కృషిచేయాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి సూచించారు. కోటగిరి మండల కేంద్రంలోని రాంపూర్ రోడ్డులో ఈత చెట్ల పెంపకాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో భాగంగా ఈతవనాన్ని పెంచేందుకు జిల్లా వ్యాప్తంగా కృషిచేశామన్నారు. కోటివరాల కింద గీత కార్మికులకు ఐదెకరాల భూమి ఇచ్చామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిలో 5వేల చెట్లు పెంచడం అభినందనీయమని పేర్కొన్నారు. రాంపూర్ ఈత వనంలో గీత కార్మికులు కల్లు తీయడాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రజలకు స్వచ్ఛమైన కల్లును అందించాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛమైన కల్లును తాగాలని, కల్తీకల్లు సేవించి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని సూచించారు. జిల్లాలో కల్తీకల్లు నిరోధానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు, ఎస్ఐ జమీల్, డీటీఎఫ్ ఎస్ఐ విలాస్ కుమార్, సుదర్శన్, శ్రీనివాస్, చంద్రశేఖర్, సీసీఎస్ అధ్యక్షులు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్, గీత పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్, నాయకులు శ్రీధర్ గౌడ్, గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 'డ్వాక్రా సంఘ సభ్యులు ఆర్థికంగా ఎదగాలి'

జుక్కల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలో వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న డ్వాక్రాసంఘాల సభ్యులు బ్యాంకు రుణాలను తీసుకొని ఉపాధిపొంది, ఆర్థికంగా ఎదగాలని జుక్కల్ మండల ఐకేపీ ఏపీఎం సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పాలకవర్గం నూతన కమిటీ సంఘసభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డ్వాక్రా సంఘ సభ్యులు శ్రీనిధి రుణాలు పొంది వారంలో మంచి రంగాల్లో రాణించాలని ఆయన అన్నారు. అదేవిధంగా సీఆర్‌పీ జంగమ్మ, నర్సింగమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి అభివృద్ధి చెందాలని వారు పిలుపునిచ్చారు.

## వ్యవసాయ యాంత్రీకరణ కోసం దరఖాస్తులకు ఆహ్వానం

వర్ని, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సత్యనా రాయణ పురం గ్రామపరిధిలో వ్యవసాయ యాంత్రీకరణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కార్యదర్శి సాయిలు తెలిపారు. వ్యవసాయ ఉత్పాదక కోసం స్వీకరించే ఈ దరఖాస్తులను గ్రామ సచివాలయంలో అందజేయాలని ఆయన కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నసురుల్లాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల కొచ్చేరి మైసమ్మ ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాకుండా వివిధ మండలాల భక్తులు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మెక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం కొచ్చేరి మైసమ్మ తల్లి అని అన్నారు. అనంతరం భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో సహా పంక్తి భోజనాలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకసౌకర్యాలు కల్పించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

● ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు



నీటి నిల్వలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

ఆర్మూర్‌టౌన్, జూన్27 (ఆంధ్రజ్యోతి): ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. పట్టణంలోని కమలనెహ్రూ కాలనీలో యుపీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రైడేడ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి నీటి నిల్వలను పరిశీలించి నిల్వ ఉన్న నీటిని తొలగించారు. డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు సంభవించే ప్రమాదం ఉన్నందున ప్రతీ ఒక్కరు ఇంటి పరిసరాల ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, ఏఎన్ఎం కమలఉన్నారు.

**భీమ్‌గల్ :** సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిష నర్ గోపు గంగాధర్ తెలి పారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో వివిధ వార్డుల లో శానిటేషన్ పనులు చేపట్టారు. వర్షాకాలంలో దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు, బోధకాలు వంటి వ్యాధులు సోకే అవ కాశం ఉందన్నారు. కావున తమ ఇంటి పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ట్యాంకులు, టైర్లు పగిలిపోయిన పాత వస్తువు లు, పాత బకెట్లలో నిల్వ ఉన్న నీటిని మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేశారు. పరిశు భ్రతపై అవగా హన కలిగించేందుకు ప్రతీ శుక్రవారం డ్రైడేగా చేపట్టనున్నట్లు కమిషనర్ తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి కిట్లను అందజేశారు.

**మద్నూర్ :** మండలంలోని పెద్దతడుగూర్ గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడేను కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్ మద్నూర్ ఎంపీడీవో రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాలలో ఫ్రైడే డ్రైడేను నిర్వహిం చాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నర్సయ్య, కారోబారి మారుతి, పాల్గొన్నారు.

**మహమ్మద్‌నగర్ :** మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటిపరిసరాలలో ఉన్న నీటిని తొలగించడంతో పాటు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.

## 'ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి'



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు, నాయకులు

ఏర్గట్ల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): రైతు భరోసా చెల్లింపుల్లోని మిగులు నగదును రైతులకు చెల్లించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు రైతులు తహసీల్దార్ మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 44 వేల కోట్లకు కేవలం 19 వేల కోట్లు మాత్రమే ఇచ్చి 25వేల కోట్లు ఎగ్గొట్టిందని, మిగులు నగదు రైతులకు వెంటనే చెల్లించాలని రైతుల తరఫున బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎనుగందుల రాజాపూర్ణానందం, మాజీఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జక్కని మధుసుధన్, సొసైటీ చైర్మన్‌లు పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, బర్మ చిన్ననర్సయ్య, కొలిప్యాక శ్రీను, అంజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌లకు బస్సుల ప్రారంభం



బస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,జూన్ 27 (ఆంధ్రజ్యోతి): బోధన్ డిపో నుంచి కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం నూతన ఎక్స్‌ప్రెస్ బస్సులను శుక్రవారం ఆర్టీసీ డిపోమేనేజర్ విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం 1:15 గంటలకు కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌కు బస్సు ప్రతిరోజు ఉంటుందన్నారు. కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌కు ప్రతిరోజు బస్సు సౌకర్యం ఉంటుందన్నారు.

**బాన్సువాడటౌన్ :** తీర్థయాత్ర , విహారయాత్రలు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారు. భద్రాచలం , కాళేశ్వరం , ధర్మపురి , గాన్‌గాపూర్ , వేములవాడ , మెదక్‌చర్చి , రహమతాబాద్ దర్గా వెళ్లే వారికి డీలక్స్ బస్ సౌకర్యం కల్పిస్తామని , ఆసక్తి గల వారు గోపికృష్ణ 9063408477 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన న్యాయవాదులు



ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన న్యాయవాదులు

బోధన్‌రూరల్,జూన్27(ఆంధ్రజ్యోతి): బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని శుక్రవారం బోధన్ న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయవాదులకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని కోరారు. సమాజంలో న్యాయవాదుల పాత్ర చాలా ముఖ్యమైందని పేర్కొన్నారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఇప్పించి ఆదుకోవాలన్నారు. న్యాయవాదులు తమ వృత్తితో పాటు సామాజిక, పౌర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చినట్లయితే వాటి పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షులు రాములు, న్యాయవాదుల హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గంగారెడ్డి, ఉపాధ్యక్షులు బానోత్ రమేష్, ప్రధాన కార్యదర్శి సీహెచ్‌వీ హన్మంత్ రావు, న్యాయవాదులు పోశెట్టి, యూసుఫ్, అబీద్ హైమద్ సోఫీ, ఇంద్రకరణ్, రాఘవేందర్, గంగాధర్ గౌడ్, లక్ష్మణ్, సుధీర్ దేశ్‌ముఖ్‌లతో న్యాయవాదులు తదితరులున్నారు.

## మెడికల్ ఆఫీసర్‌కు సమ్మె నోటీసు అందజేత

రుద్రూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగస్వాములవుతామని ఆశా కార్యకర్తలు రుద్రూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అయేషా సిద్దిఖీకి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు నన్నేసాబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. లేబర్‌కోడ్‌లను రద్దు చేసి, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు భూలక్ష్మి, వాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ లత, నాయకులు శోభ, లక్ష్మి, ప్రేమ, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి

బోధన్‌రూరల్ జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం అధికారులకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చామని టీయూసీఐ రాష్ట్ర కమిటీ నాయకులు మల్లేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జే.శంకర్ గౌడ్ అన్నారు. జూలై 9వ తేదీలోపు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల కార్మికులు సమ్మెకు వెళ్తారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు సీతారాం, టీయూసీఐ, సీఐటీయూ సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో నిరసన



నీటికోసం నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

కామారెడ్డిటౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామపరిధిలో గల గురురాఘవేంద్ర కాలనీవాసులు నీటికోసం ఖాళీబిందెలతో శుక్రవారం నిరసన తెలిపారు. కాలనీ పరిసరాలలో నీటి వనరులున్న పంచాయతీ సిబ్బంది నిర్వాకంతో తమకు నీరు అందడం లేదని వాపోయారు. రెండు నెలల నుంచి నీటి సమస్యలను తీర్చాలని సిబ్బందికి కోరినప్పటికీ నామమాత్రంగానే స్పందిస్తున్నారని తెలిపారు. నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యోగాలకు సమయానికి వెళ్లలేకపోతున్నామని పేర్కొన్నారు. వాటర్‌ట్యాంక్‌లో నీరు నిల్వ ఉంటు న్నప్పటికీ సిబ్బందికి సరాఫరా చేయరాకపోవడంతో నీళ్లు అందడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సమస్యను తీర్చాలని కోరారు.

## సరస్వతి దేవీ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

రాజంపేట, జూన్27(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో నూతనంగా ఇంటర్ ఫార్మాటెక్నాలజీ, కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ కోర్సులను ప్రారంభించి, సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపనకు డీఈవోరాజు భూమిపూజ చేశారు. కేజీబీవీ పదోతరగతిలో మొదటిస్థానంలో నిలిచిన విద్యార్థులను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో జీసీడీఓ సుకన్య, ఎంఈవో పూర్ణచందర్‌రావు, ఎంఆర్‌వో జానకి, ఎంపీడీఓ రఘురాం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరయ్య పాల్గొన్నారు.



టీయూలో స్నాతకోత్సవానికి ముస్తాబైన సైన్స్ భవనం


సీనియర్ ప్రొఫెసర్లతో సమీక్ష నిర్వహిస్తున్న వీసీ, యాదగిరి రావు

# టీయూ స్నాతకోత్సవానికి భారీ ఏర్పాట్లు

- అధికారులతో వీసీ యాదగిరి రావు వరుస సమీక్షలు
- 19 ఏళ్ల తర్వాత రెండో స్నాతకోత్సవం
- ఘనంగా జరిపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న వీసీ
- కాన్వకేషన్‌కు హాజరుకానున్న వర్సిటీ చాన్స్‌లర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

డిచ్‌పల్లి,జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ ఏర్పడిన తర్వాత 2వ స్నాతకోత్సవం వచ్చే నెల 16న జరపాలని నిర్ణయించడంతో వీసీ ప్రొ.యాదగిరి రావు, రిజిస్ట్రార్ యాదగిరి తో కలిసి ఏర్పాట్లపై వేగవంతంగా చర్యలు తీసుకుంటు సమీక్షలు నిర్వహిస్తున్నారు. గత కొన్నేళ్లుగా వాయిదాలు పడుతూ వచ్చిన స్నాతకోత్సవం ఎట్టకేలకు జూలై 16న జరగనుండటంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలు నోటిఫికేషన్‌లు ఇచ్చిన కాన్వకేషన్ వాయిదాలు పడుతు వచ్చింది. గత ఏడాది వైస్ చాన్స్‌లర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొ.యాదగిరిరావు కాన్వకేషన్ నిర్వహనపై ప్రత్యేక చర్యలు తీసుకుంటు ముందుకెళ్లారు. ఇందుకు అనుకూలంగా వీసీ యాదగిరి రావు ఇటీవల చాన్స్‌లర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి స్నాతకోత్సవ నిర్వహణపై వివరాలు అందించి ఆహ్వానం పలికారు. అందుకు ఆయన సానుకులత వ్యక్తం చేశారు. దీంతో వీసీ, రిజిస్ట్రార్‌లు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఇప్పటికే అధికారులతో సమీక్షలు నిర్వహించారు. కాన్వొకేషన్ విజయవంతం కోసం సీనియర్ అధ్యాపకులతో కమిటీలు ఏర్పాటు చేశారు.

**● వర్సిటీ ఏర్పాటు అనంతరం 2వ స్నాతకోత్సవం**

తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాడిన తర్వాత మొదటి సారి గత వీసీ అక్బర్ అలీఖాన్ హయంలో 2013 నవంబర్ 13న నిర్వహించారు. అప్పటి నుంచి నేటి వరకు తెలంగాణ వర్సిటీ స్నాతకోత్సవం జరగ లేదు. కొందరు గతంలో వచ్చిన వీసీలు స్నాతకోత్సవం నిర్వ హణపై ప్రయత్నాలు చేసి నోటిఫకేషన్ ఇచ్చిన అది ముందుకు సాగాలేదు. ఎట్టకేలకు జూలై 16న స్నాతకోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరుకానుండటంతో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

**● ప్రతిభ గల విద్యార్థులకు బంగారు పతకాలు**

ఈ కాన్వకేషన్‌లో తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో యూజీ, పీజీ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలు అందజేయనున్నారు. పీహెచ్‌డీ సాధించిన విద్యార్థులకు పట్టాలు అందిస్తారు. పలు విద్యాసంస్థల నిర్వహకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిదులు, రాజకీయ నాయకులు గోల్డ్ మెడల్స్, కాన్వకేషన్ ఏర్పాటుకు 33.80 విరాళాలు వచ్చిన్నట్లు తెలిసింది. 132 బంగారు పతకాలు తయారు చేయించారు. 19ఏళ్ల తర్వాత 2వ స్నాతకోత్సవం నిర్వహిస్తుండటంతో విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.



టీయూ పరిపాలన భవనం



టీయూ స్వాగత తోరణం


గ్రామంలో రథయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

## ధర్పల్లిలో వైభవంగా జగన్నాథ రథయాత్ర

ధర్పల్లి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో జగన్నాథ రథయాత్ర కన్నుల పండుగగా శుక్రవారం నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ రథయాత్రలో జగన్నాథ సమేతుడైన బలరామ సుభద్రుల విగ్రహ మూర్తులను ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం గ్రామంలో రథయాత్రను నిర్వహించారు. రథయాత్రను తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కుమ్మరి గంగరాజం, ప్రవీణ్‌రెడ్డి, సుమన్, కమ్మరిగంగాధర్, రవి, రాజు, భక్తులు పాల్గొన్నారు.


జగన్నాథ సమేత బలరామ, సుభద్ర విగ్రహ మూర్తులు

## కన్నుల పండువగా సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం

భిక్కనూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండల కేంద్రంలోని నగరేశ్వర ఆలయంలో సంతోషిమాత ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పురం రాజమౌళి ఆధ్వర్యంలో పెద్దఎత్తున లోక కల్యాణార్థం హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


భిక్నూరు నగరేశ్వర ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

## బ్యాక్‌లాగ్ పరీక్షలు నిర్వహించాలి

- సీవోఈకి ఏబీవీపీ నాయకుల వినతి


సీవోఈకి వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

డిచ్‌పల్లి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో బ్యాక్‌లాగ్ పరీక్షలు నిర్వహించాలని ఏబీవీపీ వర్సిటీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సీవోఈ సంపత్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు అమృత్‌చారి మాట్లాడుతూ వచ్చే సెమిస్టర్ పరీక్షలను, రెగ్యూలర్ పరీక్షలతో బ్యాక్‌లాగ్ పరీక్షలను నిర్వహించాలని వన్ టైం చాన్స్ ఇవ్వాలని సంపత్ కుమార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అక్షయ్, పృథ్వి, మనోజ్, శ్రీను, పాల్గొన్నారు.

## విదేశీ వస్తువులు వాడొద్దు.. స్వదేశీ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగించొద్దు!

- దక్షిణ మధ్య క్షేత్ర సంఘటక్ జగదీష్ జీ


మాట్లాడుతున్న జగదీష్‌జీ

కామారెడ్డి టౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): విదేశీ వస్తువులు వాడుతూ స్వదేశీ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తున్నామని దక్షిణ మధ్య క్షేత్ర సంఘటక్ జగదీష్ జీ అన్నారు. శుక్రవారం లింగాపూర్‌లోని ఓ పాఠశాలలో స్వదేశీ విధానాలు, స్వావలంబన్ భారత్ అభియాన్‌లో విద్యార్థుల పాత్రలపై అవగాహన సదస్సు చేపట్టారు. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు విదేశీ వస్తువులు వాడుతూ స్వదేశి ఆర్థిక వ్యవస్థను కొల్లగొడుతున్నామన్నారు. చైనా, టర్కీ, అమెరికా వస్తువులు వాడొద్దని పిలుపునిచ్చారు. ప్రపంచంలో భారత్ 3వ ఆర్థిక దేశంగా ఎదగడానికి మనం వాడే వస్తువుల నుంచే మొదలుకొని స్వదేశి ఆర్థిక విధానాలు పాటించడం శ్రేయస్కరమని తెలిపారు. పెద్దపెద్ద మాల్స్‌లలో కొనుగోలు చేయకుండా ఊర్లలో ఉండే దుకాణాల్లో వస్తువులు కొంటే స్వయం ఉపాధి పొందే వ్యక్తులను ప్రోత్సహించినట్లు అవుతాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరన్ మంచ్ తెలంగాణ ప్రాంత యువ ప్రముఖ్ రాహుల్ కుమార్, రంజిత్ మోహన్, సంతోష్‌గౌడ్, ఆంజనేయులు పాల్గొన్నారు.


బురదలోనే ఉర్దూ మీడియం పాఠశాలకు వస్తున్న చిన్నారులు

'ఆంధ్రజ్యోతి' పరిశీలన


అంగన్‌వాడీ కేంద్రానికి వస్తున్న చిన్నారులు

# రోడ్డంతా.. బురదమయం!

- బురద రోడ్డే పాఠశాలకు, అంగన్‌వాడీ కేంద్రానికి దారి
- ఇబ్బంది పడుతున్న గర్భిణులు, బాలింతలు
- బురదలో జారిపడుతున్న చిన్నారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

బోధన్‌రూరల్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలకు వెళ్లాలంటే బురదలో నడవాల్సిందేనా అని విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే చిన్నారులు, మహిళలు ప్రశ్నిస్తున్నారు. బోధన్ పట్టణంలోని పాండుఫారంలో గల ఎంపీపీఎస్, పాండు ఫారం ఉర్దూ మీడియం పాఠశాల, పాండుఫారం అంగన్‌వాడీ కేంద్రాలు ఒకేచోట ఉన్నాయి. ఈ పాఠశాలలకు వెళ్లాలంటే బురదమయంగా మారిన రోడ్డుపై విద్యార్థులు నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది వరకు కురిసిన వర్షాలకు పాండుఫారం ప్రాంతంలోని రోడ్లన్నీ బురదమయంగా మారాయి. ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీకి వెళ్లాలంటే బురదలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంగన్‌వాడీ కేంద్రానికి గర్భిణి స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం కోసం రావాల్సి ఉంటుంది. రోడ్డు అంత బురదమయంగా మారడంతో భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, అంగన్‌వాడీ చిన్నారి బురదలో జారి పడడంతో పిల్లల బట్టలు బురదమయంగా మారడంతో స్కూల్ టీచర్లు తిరిగి పిల్లలను ఇంటికి పంపించాల్సి వచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదవాలని, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెబుతున్న ఇలాంటి కొన్ని చోట్ల రోడ్డంతా బురదమయంగా మారడంతో పిల్లలు ఇబ్బందిపడే పరిస్థితి ఏర్పడింది. కావున ఈ రోడ్డును బాగు చేయాలని కాలనీవాసులు, చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మొరం రోడ్డు వేయాలని కాలనీవాసులు, అంగన్‌వాడీ టీచర్లు, ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు కోరుతున్నారు.

### పిల్లలు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు..

- రజియా బేగం, పాఠశాల ఉపాధ్యాయురాలు



తమ పాఠశాలకు పిల్లలు రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు వచ్చే రోడ్డంత బురద మయంగా మారింది. చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు వచ్చే రోడ్డును బాగు చేయాలి.

### వర్షాలతో పాఠశాలకు వచ్చే రోడ్డు బురద మయం

- శ్రీనివాస్ గౌడ్, అచన్‌పల్లి, బోధన్



తమ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాలు రెండు, ఒక ఉర్దూ మీడియం పాఠశాల ఉంది. వర్షాల కారణంగా పాఠశాలకు వచ్చే రోడ్డండా బురద మయంగా మారింది. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ అధికారులు, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తమ కాలనీలో బురదమయమైన రోడ్లను బాగు చేయాలి.

## సీనియర్ నేషనల్ స్విమ్మింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన బినోల క్రీడాకారిణి


సీనియర్ నేషనల్ స్విమ్మింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన బినోలకు చెందిన మిట్టపల్లి రిత్విక



గెలుపొందిన పతకంతో మిట్టపల్లి రిత్విక

నవీపేట, జూన్ 27(ఆంధ్రజ్యోతి): స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 26వరకు ఒడిశా రాజధాని భువనేశ్వర్ కలింగ స్టేడియంలో జరిగిన 78వ సీనియర్ అక్విటిక్ నేషనల్ చాంపియన్ షిప్-2025 స్విమ్మింగ్ పోటీల్లో మండలంలోని బినోలకు చెందిన మిట్టపల్లి రిత్విక గోల్డ్ మెడల్ సాధించింది. తెలంగాణ రాష్ట్రం నుంచి పోటీలలో పాల్గొన్న మిట్టపల్లి రిత్విక 50మీటర్ల బెస్ట్ స్ట్రోక్‌లో ఉత్తమైన ప్రతిభ కనబర్చి 33. 98 సెకన్‌లలో పూర్తిచేసి జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించింది. మిట్టపల్లి రిత్విక వచ్చే జూలై 14వ తేది నుంచి జర్మనీ రాజధాని బెర్లిన్‌లో జరిగే వరల్డ్ యూనివర్సిటీ పోటీల్లో ఇండియా తరఫున ఆమె ఈ పోటీల్లో పాల్గొననుంది. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన మిట్టపల్లి రిత్వికను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, కార్యదర్శి ఉమేష్, జిల్లా అధ్యక్షులు గడీల శ్రీరాములు అభినందించారు.



ఎమర్జెన్సీ కాలం నాటి దృశ్యాలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

## ఎమర్జెన్సీ భారతచరిత్రలో చీకటి అధ్యాయం

● బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

కామారెడ్డిటౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ భారతచరిత్రలో చీకటి అధ్యాయమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా బీజేపీ కార్యాలయంలో ఎమర్జెన్సీ విధించి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా నాడు జరిగిన ఆక్రందనల దృశ్యాలపై ఎగ్జిబిషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పునాదులను కదలించడానికి అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నియంతగా వ్యవహరించిన తీరుఅత్యంత దౌర్భాగ్యమని అన్నారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తు పౌర హక్కులను కాలరాస్తు 21నెలల పాటు సాగిన నియంత్రత్వ, నిరంకుశ ప్రభుత్వ నిర్బంధాలను ఎదిరించి ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పాటుపడిన వీరులందరికీ జోహార్లని తెలిపారు. అనంతరం ఎమర్జెనీలో పాల్గొన్న రంజిత్‌మోహన్, రాజిరెడ్డిలను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్రఅధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు చిన్నరాజులు, జిల్లా మాజీఅధ్యక్షురాలు అరుణతార, బాణాల లక్ష్మారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు మురళీధర్‌గౌడ్, రాష్ట్రకార్యవర్గసభ్యుడు పైలా కృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శులు నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నాయకులు వేణు, రవీందర్,లింగారావు, రాజగోపాల్ పాల్గొన్నారు.

## 9న చేపట్టే సమ్మెకు అనుమతించాలని వినతి

కామారెడ్డిటౌన్, జూన్27(ఆంధ్రజ్యోతి): 44కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4కోడ్‌లు తెచ్చి కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తోందని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మిర్జా అ యాజ్‌బేగ్, ప్రధానకార్యదర్శి నర్సింగ్‌రావు అన్నారు. శుక్రవారం కమిషనర్ రాజేందర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కామారెడ్డిలోను సమ్మె నిర్వహిస్తున్నామని ఆ సమ్మెలో పాల్గొనేందుకు అనుమతించాలని కోరారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాన్ని పర్మినెంట్ చేసేలోపు రూ.26వేలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్రప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయరాదని, ప్రభుత్వ రంగ సంస్థలలో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్, రాజిరెడ్డి, లక్ష్మీ, వరుణ్, రూపేష్, అస్మాబేగం పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు తప్పనిసరి

● ఎస్సై నరేష్

మాచారెడ్డి, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ప్రతిగ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై నరేష్ కోరారు. శుక్రవారం పాల్వంచ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్సై ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వలన దోపిడీ, దొంగతనాలను నివారించవచ్చునని, గ్రామాల్లో జరిగినటువంటి దొంగతనాలను, దొంగల కదిలికలను తెలుసుకోవచ్చని అన్నారు. గ్రామాల్లో కొత్తవ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమని, ప్రతి గ్రామంలో గ్రామస్థులు ఏకమై ప్రధానవీధుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం సైబర్‌మోసాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారుల పట్ల అశ్రద్ధ వహిస్తే చర్యలు

● మండల ప్రత్యేక అధికారి దయానంద్

నసురుల్లాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ సెంటర్‌లోని అంగన్‌వాడీ టీచర్లు విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి దయానంద్ అన్నారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండలంలోని లింగంపల్లి తండా గ్రామ అంగన్‌వాడీ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ సెంటర్‌లో విద్యార్థులు లేకపోవడంతో విద్యార్థులు సెంటర్‌కు ఎందుకు రాలేదని అంగన్‌వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెంటర్‌లోని రిజిస్టర్‌లను పరిశీలించారు. విద్యార్థులు, గర్భిణులు, బాలింతలు సెంటర్‌కు తప్పకుండా వచ్చేలా చూడాలని అంగన్‌వాడీ టీచర్‌ను ఆదేశించారు. అదేవిధంగా గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికారాన్ని అందజేయాలన్నారు. అనంతరం ఫ్రైడే డ్రైడేలో భాగంగా గ్రామంలోని మురికి కాలువలు, వీధులను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పంచాయతీ సెక్రటరీకి ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి వెంట ఎంపీడీవో సూర్యకాంత్, ఉపాధిహామీ ఏపీవో సౌజన్య, అంగన్‌వాడీ టీచర్, చిన్నారులు, తదితరులు ఉన్నారు.

## మిర్జాపూర్ ఊర చెరువు తూముకు షట్టర్ నిర్మించాలి

నసురుల్లాబాద్, జూన్27 (ఆంధ్రజ్యోతి): మిర్జాపూర్ గ్రామ ఊర చెరువుకు తుమ్‌కు షట్టర్ లేకపోవడంతో వర్షం నీరు చెరువులోకి వచ్చి, వృథాగా పోతోందని, చెరువులో నీరులేక చెరువు బీడుగా మారుతుందని రైతులు అన్నారు. శుక్రవారం మిర్జాపూర్ రైతులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగునీరు లేక చెరువు కింద ఉన్న పంట పొలాలకు నీరు లేక 250 ఎకరాల ఆయకట్టు భూమి బీడుగా మారిందన్నారు. సాగునీటి అధికారులు పట్టించుకోక పోవడంతో, సాగునీటి అధికారుల పని తీరుపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మిర్జాపూర్ సొసైటీ చైర్మన్ రాంబాబు, మాజీ ఎంపీటీసీ లాలయ్య, మాజీ సర్పంచ్ సాయిరాం, మాజీ ఎంపిటిసి నాగనాథ్ పటేల్, డైరెక్టర్ రాములు, అచ్చయ్య, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ఎల్లారెడ్డి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని అబ్జర్వర్ రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే ముఖ్యమని కష్టపడ్డ కార్యకర్తకు భవిష్యత్తులో పదవులు పొందుతారని అందరు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబాతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు ,టౌన్ ప్రెసిడెంట్ వినోద్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాల్

# అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

● డీఎఫ్‌వో నిఖిత



అటవీ భూముల రికార్డులను పరిశీలిస్తున్న డీఎఫ్‌వో నిఖిత

పెద్దకొడప్‌గల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): అటవీ భూములను ఎవరూ ఆక్రమణ చేసినా ఉపేక్షించేది లేదని, ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా అటవీశాఖ అధికారి నిఖిత స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకొడప్‌గల్ మండలంలోని కాటేపల్లి తండా శివారులో ఆక్రమణకు గురైన అటవీభూములను పరిశీలించారు. ఈ సందర్భంగా నిఖిత మాట్లాడుతూ జిల్లాలో కొన్నిప్రాంతాల్లో ఇటీవల వర్షాలు కురియగానే కొంతమంది అటవీ ప్రాంతానికి వెళ్లి భూములను ఆక్రమణ చేస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎవరైనా అటవీభూమి తమది అని చెప్పుకుంటే దానికి ఆర్ఎఫ్‌వోఆర్ కాపీ గానీ, రెవిన్యూ అధికారులు జారీ చేసిన పట్టా ఉన్నా భూములను సాగు చేయాలే తప్ప అటవీ భూముల జోలికి వెళ్లొద్దని తెలిపారు. కాటేపల్లి తండా శివారులో కూడా అటవీ భూమి ఆక్రమణకు గురైందని, ఈ భూమిలో త్వరలో అటవీశాఖ తరఫున మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం తండావాసులు మాట్లాడుతూ తమ తండా పరిధిలో అటవీ భూములను ఫారెస్ట్ అధికారులు గుర్తించిన విధంగానే ఇతర ప్రాంతాలలో కూడా కబ్జాకు గురైన భూములను తిరిగి అటవీశాఖ ఆధీనంలోకి తీసుకుంటేనే తమ తాము కబ్జా చేసిన భూములను వదులుకుంటామని లేకుంటే తాము కూడా ఈ భూములను వదులుకోబోమని తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ ఫారెస్ట్ అధికారి సునీత, పిట్లం ఎఫ్ఆర్‌వో రవి కుమార్, కొలాస్ డీఆర్‌వో అభిలాష్ సిబ్బంది పాల్గొన్నారు.



బైరాపూర్‌లో వరి నాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

## రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి: ఏడీఏ

బీర్కూర్, జూన్27 (ఆంధ్రజ్యోతి): రైతులు వీలైనంత రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని, సమతుల్య ఎరువుల యాజమా న్యం పాటించాలనీ ఏడీఏ అరుణ రైతులకు సూచించారు. శుక్రవారం ఆమె బీర్కూర్ మండలంలోని భైరాపూర్, బరంగ్ ఏడ్గి గ్రామాలలో పర్యటించారు. వరి నాట్ల పనులు పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట పెరుగుదలకు అవసరమైన అన్ని పోషకాలను సరైన నిష్పత్తిలో అందించేలా ఎరువులు వాడాలన్నారు. అలావాడటం వల్ల మొక్కల పెరుగుదల మెరుగుపడుతుందని, అధిక దిగుబడిని సాధించడానికి సహాయపడతాయన్నారు. నారుమడిలో జింకు లోపం ఏర్పడే అవకాశం ఉన్నందున ఎకరాకు ఒక కిలో జింకు సల్ఫేట్ వాడాలన్నారు. నాట్లు వేసే ముందు కొనలను తుంచి వేసుకోవాలనీ, కాండం తొలిచే పురుగులు, గుడ్లు నశిస్తాయని అన్నారు. దీంతో పురుగు ఆశించకుండా పంటను కాపాడుకోవచ్చని రైతులకు సూచించారు. ఆమెవెంట వ్యవసాయశాఖ అధికారులున్నారు.

## దాబాలపై పోలీసుల దాడులు

ఎల్లారెడ్డి, జూన్27 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో ఉన్న దాబాలపై గురువారం రాత్రి ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో దాడులు చేసి మద్యం నిలువను పరిశీలించారు. ఎస్పీ ఆదేశాల మేరకు దాడులు చేశామని, దాబాలలో మద్యం విక్రయించినా, సేవించినా చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.



తనిఖీలు చేస్తున్న పోలీసులు



వివరాలను పరిశీలిస్తున్న డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి

## ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి

భిక్కనూరు, జూన్27 (ఆంధ్రజ్యోతి): ఉచిత సమగ్రవ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ డాక్టర్ స్నేహాశుక్లా అన్నారు. శుక్రవారం భిక్కనూరు మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈక్యాంప్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఏయే పరీక్షలు నిర్వహిస్తున్నారు.. వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చుతున్నారా లేదా, తదితర అంశాలను పరిశీలించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఈ క్యాంప్‌లో ప్రతిఒక్కరికీ హెచ్‌బీ, బీపీ, షుగర్, హెచ్ఐవీ, హెచ్‌బీ సాగ్, తదితర టెస్టులు చేస్తున్నామని అన్నారు. అనంతరం వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిణీ యేమిమా, రాష్ట్రటీబీ అధికారిణీ రాజేశ్వరీ, జిల్లా అధికారి రాధిక, ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రాం మేనేజర్ సుధాకర్, అధికారులు శ్యాం, శోభ, సుధాకర్ ఉన్నారు.

## అధిక ఫీజు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎల్లారెడ్డి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బైరాపూర్ రవీందర్ గౌడ్ శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న బ్రిలియంట్, కృష్ణవేణి, పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఎవరికి వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాలలను అర్హులైన అధ్యాపకులతో విద్యాబోధన చేపట్టడం లేదని అన్నారు. కేవలం ఇంటర్ డిగ్రీ చదివిన వారితో విద్యార్థులకు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. జీవో నెంబర్ 91కి విరుద్ధంగా పాఠశాలలలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫార్మ్, టై బెల్ట్, షూ, ఐడీ కార్డులు విక్రయిస్తున్నారని అన్నారు. ఈ పాఠశాలలపై చర్యలు తీసుకోకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం డీఈఓ కార్యాలయాలను ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఇసుకను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

● బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి



సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ కిరణ్మయి

బిచ్కుంద, జూన్27 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా అనుమతిలిస్తున్న ఇసుకను పక్కదారి పట్టిస్తే ఆ వాహనాన్ని సీజ్ చేసి కఠన చర్యలు తీసుకుంటామని బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ యజమానులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా హాజరైన సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకనందిస్తుంటే కొందరు ట్రాక్టర్ యాజమానులు అధిక డబ్బులకు ఆశపడి అనుమతులిచ్చిన ఇందిరమ్మ ఇళ్లకు కాకుండా ఇతరులకు విక్రయించడంపై మండిపడ్డారు. నిబంధనలు పాటించకుండా లెక్కచేయని వాహనదారులను గుర్తించి వారిని బ్లాక్‌లీస్టులో పెడతామని అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు. ట్రాక్టర్ ఇసుకకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి ఇష్టం వచ్చిన రేటును తీసుకుంటున్నారని ఫిర్యాదులు వస్తున్నందున ట్రాక్టర్ ఇసుకకు రేటును నిర్ణయించారు. మండలాలవారిగా జుక్కల్, మద్నూర్, పెద్దకొడప్‌గల్ ,పిట్లం రూ.3500, నిజాంసాగర్‌కు రూ.4వేల చొప్పున ట్రాక్టర్ ఓనర్స్ రెవెన్యూ మోటర్ వెహికల్స్ సమావేశంలో నిర్ణయించారు.నిర్ణయించిన రేటు కంటే ఎవరైనా లెక్కచేయకుండా ఇసుకను పక్కదారి పట్టించి అధిక డబ్బులకు విక్రయించుకుంటే అనుమతులు ఇచ్చిన వేబిల్లు ఆధారంగా ట్రాక్టర్ నంబర్‌తో వాహనాన్ని సీజ్‌చేసి భారీ జరిమానా విధిస్తామని సబ్‌కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీఓ గోపాల్, డిప్యూటీ తహసీల్దార్ భరత్, ఆర్ఐ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### భూభారతి సమస్యలను పరిష్కరించండి

పెద్దకొడప్‌గల్: భూభారతికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని బాన్స్‌వాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి రెవిన్యూ అధికారులకు సూచించారు. పెద్దకొడప్‌గల్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. చిన్న సమస్యలు ఉంటే ఇక్కడే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ్, డిప్యూటీ తహసీల్దార్ రవికాంత్, ఆర్ఐ అంజయ్య పాల్గొన్నారు.



గాయపడిన రాజయ్య, శ్రీకాంత్

## ఇరువర్గాల ఘర్షణ: ఇద్దరికి గాయాలు

రామారెడ్డి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్దికుంట గ్రామంలో బాత్‌రూం విషయంలో శుక్రవారం ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో తండ్రీకొడులకు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మద్దికుంట గ్రామానికి చెందిన ముదాం రాజయ్య, ముదాం నరేష్, ఇంటి పక్కనే ఉంటున్న ముదాం నర్సయ్య, ముదాం శ్రీకాంత్‌ల మధ్య బాత్‌రూం విషయంలో ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో ముదాం రాజయ్య తలపై కర్ర, గొడ్డలితో తీవ్రంగా దాడిచేశారు. అలాగే నరేష్ ఛాతిపై కట్టెలతో దాడి చేశారు. దీంతో ఇరువురికీ ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ముదాం నర్సయ్య, శ్రీకాంత్‌లపై కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాజారాం వివరించారు.

## యువకుడిపై కేసు నమోదు

రామారెడ్డి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన యువతి సెల్‌ఫోన్ చేస్తూ వేధిస్తున్న తుంపాల కృష్ణ అనే యువకుడిపై శుక్రవారం కేసు నమోదైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాజారాం వెల్లడించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజారాం హెచ్చరించారు.

## బీటీ రోడ్లకు మోక్షం కలిగేదెన్నడో?

(5వ పేజీ తరువాయి)

మేలు జరుగుతుందని ప్రయాణికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

● రోడ్లు బాగోలేక ప్రయాణ భారం

యాచారం, వజ్జపల్లితండా పూర్యానాయక్ తండా మిగితా గ్రామాల గుండా అత్యవసర పరిస్థితుల్లో నిజామాబాద్ వైపు వెళ్లాలంటే మంచిప్ప మీదుగా వెళ్లడంతో 20కిలోమీటర్ల ప్రయాణం మాత్రమే ఉంటుంది. యాచారం, మంచిప్ప గ్రామాల రోడ్డు బాగు లేకపోవడంతో దగ్గి మీదుగా జాతీయ రహదారి గుండా నిజామాబాద్ వెళ్లాలంటే 20 కిలోమీటర్ల అదనంగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. దీంతో సమయంతో పాటు వ్యయం కూడా అధిక మవుతున్నట్లు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. సదాశివనగర్ నుంచి తాడ్వాయి మండలం ఎర్రపహాడ్, లింగంపేట్ వైపు వెళ్లాలనుకునే ప్రయాణికులకు అమర్లబండ సమీపంలోని బ్రిడ్జీలు పూర్తికాకపోవడంతో బీటీరోడ్డు అక్కడక్కడ డ్యామేజ్ కావడంతో సోలార్‌ప్లాంట్, సంగాజీవాడి మీదుగా తాడ్వాయి వెళ్లాల్సి రావడంతో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### ఆర్‌అండ్‌బీ రోడ్లను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

● సుంకరి రమేష్, భూంపల్లి

ఆర్‌అండ్‌బీ అధికారులు స్థానిక నాయకులు ఎప్పుడు రోడ్లను పరిశీలిస్తూ రోడ్ల మరమ్మతులు చేపట్టేలా ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలి. రోడ్ల మరమ్మతులు చేయిస్తే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. బీటీ వేసి పదేళ్లు గడిచినా రెన్యూవల్ బీటీలు వేయకపోవడంతో రోడ్లు మరింత ధ్వంసమవుతున్నాయి. దీంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సకాలంలో రెన్యూవల్ బీటీ జరిగేలా చర్యలు తీసుకోవాలి.

## రుణాల రికవరీ సక్రమంగా జరిగేలా చర్యలు

(5వ పేజీ తరువాయి)

చేస్తున్నట్లు ఏపీఎం జగదీష్ కుమార్ అధికారిణికి వివరించారు. మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులకు ఒక జత దుస్తులను 3038 జతలను ఇప్పటికే విద్యార్థులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. మిగతా రెండో జత యూనిఫాంలు పది రోజుల్లో పంపణీ జరిగేలా చూడాలని విజయ లక్ష్మి ఆదేశించారు. కార్యక్రమంలో స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ కిరణ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు బేస్త శాంత, ఏపీఎం జగదీష్ కుమార్, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

## కులసంఘాల భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

దోమకొండ, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముత్యంపేట, అంచనూర్, దోమకొండ, గొట్టిముక్కల గ్రామాల్లో ఎమ్మెల్యే తన సొంత నిధులతో నిర్మించిన కులసంఘాల భవనాలను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్దూరి భూపాల్‌రెడ్డి, కుంట లక్ష్మారెడ్డి, మనోజ్‌కుమార్, గణేష్, ఎల్లం, సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## 'ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి'



మాట్లాడుతున్న తపస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురేష్

కామారెడ్డిటౌన్, జూన్27 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తపస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వశిష్ట డిగ్రీకళాశాలలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాస్ ఉపాధ్యాయుల హక్కుకోసమే కాదు బాధ్యతలు నిర్వర్తించుటలో ముందు ఉంటారని తెలిపారు. ఉపాధ్యాయులపై పర్యవేక్షణకు సబ్జెక్టు టీచర్లనే కాకుండా గతంలో మాదిరిగా డిప్యూటీ డీఈఓ, మండల స్థాయిలో ఎంఈవో-1, ఎంఈవో-2లను నియమించాలని ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదలచేయాలని,పీఆర్‌సీ నివేదికను తెప్పించుకుని వేతన స్థిరికరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాఘవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, రాష్ట్ర బాధ్యుడు భాస్కరచారి, రామచంద్ర, జిల్లా బాధ్యులు సత్యనారాయణ, సంగమేశ్వర్, శ్యామ్, పవన్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పెద్దకొడప్‌గల్, జూన్27 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి కిషన్ లబ్దిదారులకు సూచించారు. శుక్రవారం కాటేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ లబ్ధిదారులు కొలతల ప్రకారం ఇళ్లు నిర్మించుకుంటే దశలవారీగా బిల్లులు వారి ఖాతాలలో జమచేస్తామని తెలి పారు. బిల్లులు లబ్ధిదారులకు నేరుగా ఖాతాలలో జమ చేస్తామన్నారు. ఇంటి నిర్మాణపనులు కూడా తొందరగా పూర్తిచేసుకోవాలని సూచించారు. గ్రామం లో 17 ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయని, ఇందులో 8మం ది నిర్మాణాలు చేసుకుంటున్నారని చెప్పారు. అంతకుముందు గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద నిర్వహిస్తున్న నర్సరీలో మొక్కలను పరిశీలించా రు. నర్సరీలో అక్కడక్కడ ఉన్న పిచ్చిమొక్కలను తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. రానున్న రోజుల్లో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, ఏపీవో సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ పాల్గొన్నారు.



## సినిమా గైడ్ కామారెడ్డి

**కామారెడ్డి**

దర్శన్ - సితారే జమీన్ పర్
ప్రియా 70 - 8 వసంతాలు
ప్రియా 35 - కుబేరులు

**బాన్సువాడ**

మహేశ్వరి - కన్నప్ప
వెంకటేశ్వర - శ్రీశ్రీశ్రీ రాజావారు



## చికెన్ ధరలు

| రకం | : | లైవ్ | విత్‌స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|---|
| సుగుణ (కిలో) | : | 180 | 220 | 240 |
| వెన్‌కాబ్(కిలో) | : | 130 | 160 | 190 |

